# కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

### అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్

చండూరు, జూన్ 12: కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బాడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని మంచికంటి గోపమ్మ స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ మేరకు విద్యార్థులకు పుస్తకాలతో పాటు ఏకరూప దుస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే తాను విద్యను అభ్యసించానని తెలిపారు. అనంతరం కొంతమంది విద్యార్థులకు స్వయంగా అడ్మిషన్ ఇచ్చి పాఠశాలలో చేర్పించారు. అదే విధంగా పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం భవిత కేంద్రాన్ని పరిశీలించారు. ఎంఈఓ ఊట్కూరి సుధాకర్‌రెడ్డి, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు శంకర్‌రెడ్డి, మంచికంటి ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మంచికంటి వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మంచికంటి గోపమ్మ స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్

**ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి**

తిరుమలగిరి(సాగర్), జూన్ 12: మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా అందరు కృషి చేయాలని మండల స్పెషల్ అధికారి ఎస్.శారదా అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జడ్పీహైస్కూల్‌ను ఆమె సందర్శించి విద్యార్థులకు యూనిఫాం అందజేశారు. దేవాలయ కమిటీ ఛైర్మన్ ఎస్.నాగిరెడ్డి, సామాజిక కార్యకర్త పగడాల సైదులు, ఎంపీడీవో మల్లేశం, ఎంపీవో భిక్షం, ఆదర్శ కమిటీ ఛైర్మన్ రజిత, ఉపాధ్యాయులు అమృతయ్య, జార్జి, సరోజినిదేవి, గౌసియా, వినయ్‌కుమార్, భాను, లక్ష్మీరాం, శైలజ, అనితాదేవి, సత్యనారాయణ, పద్మ, సాయిబాబా, కుమారస్వామి, వెంకటేశ్వర్లు, రాములు పాల్గొన్నారు.

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

పెద్దవూర, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏటీడీవో శ్రీనివాసులు అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల, ఎస్టీ రెగ్యులర్ హాస్టల్, చలకుర్తి స్పెషల్ హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల, హాస్టల్ సిబ్బంది హాజరు పట్టిక, వంట గది, హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. త్వరలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పాఠ్య పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేస్తామన్నారు. హెచ్‌ఎం బాలాజీనాయక్, వార్డెన్లు కొల్లు బాలకృష్ణ, సుధాక్, ఉపాధ్యాయులు రాంరెడ్డి, కృష్ణ, షబ్బీర్, సైదులు, సంధ్య, షాహీన్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

**విద్యాభివృద్ధే ధ్యేయం**

కట్టంగూర్, జూన్ 12: విద్యారంగాన్ని మరింత అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని నకిరేకల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం కట్టంగూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కోటేశ్వర్‌రావు, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ పద్మ, రెడ్డిపల్లి సాగర్, గట్టి గొర్ల సత్తయ్య, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్‌గౌడ్, ఇన్‌చార్జి హెచ్‌ఎం కొంక అంథోని, గఫూర్, చిన్ని శ్రీనివాస్, విజయ్‌కుమార్, మహాలక్ష్మి, నీరజ, సునంద తదితరులు పాల్గొన్నారు.

**పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి**

హాలియా, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన గుణాత్మక విద్య బోధిస్తున్నామని జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి కోరారు. గురువారం పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన టీచర్స్ పేరెంట్స్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం కల్గిన ఉపాధ్యాయులు ఉన్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హైమావతి పాల్గొన్నారు.

**విద్యార్థులకు పుస్తకాలు, నోట్‌బుక్స్ అందజేత**

నకిరేకల్, జూన్ 12 : మండలంలోని తాటికల్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల విద్యాధికారి మేక నాగయ్య విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్ పర్సన్ పుట్ట సంతోషి, ఉపాధ్యాయులు వెంకన్న, తిరుమలయ్య, హరీశ్‌చంద్ర, మార్త రాములు, సత్తయ్య, వెంకట్‌రెడ్డి, కోటయ్య, జానయ్య పాల్గొన్నారు.

**ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య**

మర్రిగూడ,జూన్ 12: ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్ అన్నారు. గురువారం మండలంలోని వట్టిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తులు అందజేశారు. దామెరభీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం ఉదావత్ లచ్చిరాం ఆధ్వర్యంలో సరస్వతీ దేవికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీసీ మునయ్య,ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, హెచ్‌ఎంలు పాల్వాయి వెంకట్‌రెడ్డి, కళా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 'సామెతలతో హితబోధ శతకం' పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అష్టావధాని లక్ష్మీనరసింహమూర్తి

మిర్యాలగూడ, జూన్ 12: పట్టణంలోని విద్యానగర్ కాలనీలో వరసిద్ధి వినాయక దేవాలయంలో భాషా ప్రవీణ వారణాసి ఆంజనేయులు రచించిన సామెతలలో హితబోధ శతకం పుస్తకాన్ని గురువారం అష్టావధాని కాటేపల్లి లక్ష్మీనరసింహమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామెతలతో పద్యాలనేది ఎవరూ చేపట్టని కొత్త ప్రక్రియ అన్నారు. తేలికైన పదాలతో 102 సామెతలతో చక్కటి పద్యాలున్న ఆటవెలదిలో రాసినట్లు తెలిపారు. ఈ శతకం అజరామర కీర్తిని పొందినట్లు చెప్పారు. కార్యక్రమంలో తడకమళ్ల రామచంద్రరావు, తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థాపకులు పులి కృష్ణమూర్తిశర్మ, వారణాసి కోటేశ్వరశర్మ, శ్రీధర శర్మ, నందికొండ చంద్రయ్య, పుల్లభట్ల లక్ష్మీనారాయణశర్మ, లక్ష్మీనర్సయ్య, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

## చెరువుగట్టు హుండీ ఆదాయం లెక్కింపు


నగదు లెక్కిస్తున్న సిబ్బంది

నార్కట్‌పల్లి, జూన్ 12: చెరువుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయం హుండీని గురువారం అధికారుల పర్యవేక్షణలో లెక్కించారు. ఈ మేరకు 79 రోజులకు గానూ భక్తులు సమర్పించిన కానుకులను లెక్కించగా మొత్తం రూ.63,58,060 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో నవీన్ తెలిపారు. ఇందులో గుట్టపైన రూ.55,13,900, గుట్ట కింద పార్వతీ అమ్మవారి ఆలయానికి రూ.7,95,660, అన్నదానం కోసం రూ.49,500 వచ్చిందన్నారు. కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాధమ్మ చిత్రపటానికి నివాళి


నివాళులర్పిస్తున్న దృశ్యం

కట్టంగూర్, జూన్ 12: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు గోదల రాధమ్మ వర్ధంతిని గురువారం మండలంలోని పందనపల్లి గ్రామంలో నిర్వహించారు. కుటుంబ సభ్యులు గ్రామస్తులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, తారకమ్మ, రాములమ్మ, ఊర్మిళమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, జ్యోతి, యాదయ్య, రాములు, ఈరమ్మ, యాదగిరి, కృష్ణయ్య, పిచ్చయ్య, నర్సింహ, ముత్తమ్మ, భిక్షమయ్య పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి

రామన్నపేట, జూన్ 12: రామన్నపేట వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమానాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో సాధారణ సమావేశంలో మార్కెట్ యార్డు అభివృద్ధిపై చర్చించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, డైరెక్టర్లు కర్నాటి లింగస్వామి, పెద్దగోని వెంకటేశం, దిండిగళ్ల సత్తయ్య, దానయ్య, దామోదర్‌రెడ్డి, తిరుపతయ్య పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆశీర్వాదం


చిన్నారులను ఆశీర్వదిస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

పెద్దవూర, జూన్ 12: మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం పర్వేదుల గ్రామానికి చెందిన దుబ్బ రమేశ్ హేమలత దంపతుల చిన్నారులు తేజస్వి, దిలీప్‌కుమార్‌ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం నిర్వహించారు. బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి చిన్నారులను ఆశీర్వదించారు. మాజీ వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌కుమార్, అనుముల మాజీ వైస్ ఎంపీపీ బుర్రి రాంరెడ్డి, నాయకులు దండా మనోహర్‌రెడ్డి, నడ్డి లింగయ్యయాదవ్, రామకృష్ణ, జిల్లా వెంకటయ్య, కొండలు, భాస్కర్‌రెడ్డి, తేరా అఖిల్‌రెడ్డి, చామల జయంత్‌రెడ్డి, గజ్జల నాగార్జునరెడ్డి, లింగస్వామి, పోలోజు రమేశ్‌చారి, మురళీ, అబ్దుల్ కరీం, పర్వేదుల తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే అవినీతి

శాలిగౌరారం, జూన్ 12: కాంగ్రెస్ హయాంలోనే అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని శాలిగౌరారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వేమిరెడ్డి నర్సిరెడ్డి గురువారం ప్రకటనలో అన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి బీఆర్‌ఎస్‌పై ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదన్నారు. బీఆర్‌ఎస్ నాయకులపై అసత్య ఆరోపణలు హాస్యాస్పదంగా ఉందన్నారు.

## స్కూటీని ఢీకొన్న బస్సు..ఒకరి మృతి

నార్కట్‌పల్లి, జూన్ 12 : స్కూటీని బస్సు ఢీకొని ఒకరు దుర్మరణం చెందిన సంఘటన గురువారం నార్కట్‌పల్లి బైపాస్‌లో చోటు చేసుకుంది. ఎస్సై క్రాంతికుమార్ కథనం ప్రకారం.. మిర్యాలగూడెం పట్టణానికి చెందిన ఎస్‌కె అమీర్(23) తన స్నేహితుడు సయ్యద్ షోయబ్ ఇద్దరూ కలిసి స్కూటీపై హైదరాబాద్ నుంచి మిర్యాలగూడ వెళ్తున్నారు. పట్టణ శివారులోని త్రిపుర హోటల్ వద్ద నిజామాబాద్ నుంచి భద్రాచలం వైపు వెళ్తున్న బస్సు అతివేగంగా స్కూటీని వెనుక నుంచి ఢీకొట్టింది. స్కూటీ నడుపుతున్న అమీర్ ఆర్టీసీ బస్సు ఎడమవైపు టైర్ కింద పడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుడి బాబాయి మహ్మద్ రఫీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## చదువుతోనే ఉత్తమ భవిష్యత్

### సీనియర్ సివిల్ జడ్జి మంజులా సూర్యవర్


మాట్లాడుతున్న జడ్జి మంజులా సూర్యవర్

నకిరేకల్, జూన్ 12: చదువుతోనే ఉత్తమ భవిష్యత్ సాధ్యమని సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యవర్ అన్నారు. గురువారం నకిరేకల్ పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో లీగల్ అవేర్‌నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14 ఏండ్ల బాలబాలికలు పనిచేయడం చట్టరీత్యా నేరమని, పనిచేయించేవారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఈవో నాగయ్య, ఉపాధ్యాయులు సత్యవతి, సీనియర్ న్యాయవాది ప్రకాశ్‌రావు, న్యాయవాదులు యాదగిరి, సోమయ్య, వెంకన్న, నాగరాజు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు: ఎమ్మెల్యే


ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

చందంపేట(దేవరకొండ), జూన్ 12: అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని 10వ వార్డు పరిధిలోని అయ్యప్పనగర్ కాలనీలో లబ్ధిదారులు చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేశారు. నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ సుదర్శన్, మాధవరెడ్డి, మాజీ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మాజీ కౌన్సిలర్ జయప్రకాశ్ నారాయణ, వెంకటేష్, సైదులు, రాంసింగ్‌రాజ్, ఖాన్, వెంకటయ్య, హరికృష్ణ, జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సీలింగ్ భూములపై ఉద్యమించాలని వినతి



మర్రిగూడ,జూన్ 12: మండలంలోని ఖుదాభక్షిపల్లి రైతులకు ఇచ్చిన సీలింగ్ భూములకు పట్టాలు వచ్చేలా ప్రభుత్వంపై ఉద్యమించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. గురువారం మంద కృష్ణమాదిగకు రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు. 1996లో గ్రామానికి చెందిన పేద రైతులకు సీలింగ్ భూములను కేటాయించడంతో పంటలు పండించారన్నారు. రికార్డుల్లో రైతుల పేర్లను తొలగించారని వివరించారు. తహసీల్దార్ నుంచి కలెక్టర్ వరకు వినతిపత్రాలు అందజేసినా ఫలితం శూన్యమన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు జిల్లా తిరుమలేష్ మాదిగ, ఎంఎస్‌పీ మండలాధ్యక్షుడు మైలారపు రాజు మాదిగ, బూడిద కృష్ణ ఉన్నారు.

# 'భూ భారతి'తో భూములకు భద్రత


కొండమల్లేపల్లిలో దరఖాస్తులు పరిశీలిస్తున్న ఆర్డీవో


వెనిగండ్లలో మాట్లాడుతున్న మార్కెట్ ఛైర్మన్ అంకతి సత్యం


తమ్మడిపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

కొండమల్లేపల్లి, జూన్ 12 : భూ భారతితో సమస్యలు పరిష్కారమవుతాయని, భూ భారతి చట్టం అమలుతో భూములకు భద్రత లభిస్తుందని ఆర్డీవో రమణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. 12 తేదీ వరకు కొండమల్లేపల్లి మండంలో భూ సమస్యలపై మొత్తం 199 దరఖాస్తులు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్లు నరేందర్, ప్రశాంత్, సీనియర్ అసిస్టెంట్ దయాకర్‌రెడ్డి, ఆర్‌ఐలు శ్రీనివాస్, ఐశ్వర్య, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిడమనూరు, జూన్ 12: భూ భారతి చట్టం అమలుతో భూములకు భద్రత లభిస్తుందని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మండలంలోని వెనిగండ్ల గ్రామంలో రెవెన్యూ సదస్సును గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమలు చేస్తోందన్నారు. భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించి పరిష్కరించుకోవాలని సూచించారు. రైతుల నుంచి తహసీల్దార్ జంగాల కృష్ణయ్య దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో గిర్దావర్‌లు సందీప్, రాజిరెడ్డి, మండల సర్వేయర్ విజయ్ కుమార్, నాయకులు డేవిడ్, శివమారయ్య, గోవర్ధన్ యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ రవి, నాయకులు గుర్వయ్య యాదవ్, రవియాదవ్, మహేష్ యాదవ్, ఇసాక్ తదితరులున్నారు.

**భూ భారతితోనే సమస్యలకు పరిష్కారం**

పెద్దవూర, జూన్ 12: పెండింగ్‌లో ఉన్న రైతుల భూ సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రావు అన్నారు. మండల పరిధిలోని తమ్మడపల్లి గ్రామంలో గురువారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న మ్యూటేషన్లు, విస్తీర్ణ సవరణలు, వారసత్వ పట్టాలు, పాస్‌బుక్‌లలో ఉన్న తప్పులను సవరించుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ హబీబ్, రెవెన్యూ సిబ్బంది జనార్దన్, మౌనిక, రజిని బాబు, రాజేష్, గ్రామస్తులు వర్ర సైదిరెడ్డి, గుంటుక సైదిరెడ్డి, కర్నా రామాంజిరెడ్డి, కర్నా నర్సిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష సమావేశం


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న పీడీ రాజ్

చిట్యాల, జూన్ 12: మండలంలోని వట్టిమర్తి గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్లు, కంపోస్ట్ ఎరువు తయారీ, బడిబాట కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హౌజింగ్ పీడీ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అవగాహన కల్పించారు. ఈ మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలాలను పరిశీలించారు. అనంతరం బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. మార్కెట్ ఛైర్మన్ నర్రా వినోద మోహన్‌రెడ్డి, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, ఎంఈవో సైదానాయక్, కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

## బాలకార్మికులను బడిలో చేర్పించాలి

### న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి పురుషోత్తమరావు



రామగిరి, జూన్ 12: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బాలలతో పని చేయిస్తే చట్టరీత్యా చర్యలుంటాయమని న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పురుషోత్తమరావు అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయసేవాధికార సంస్థలో గురువారం బాల కార్మిక వ్యతిరేక సదస్సు నిర్వహించారు. బాల కార్మికులను గుర్తించి బడిలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారి కృష్ణవేణి, కార్మిక శాఖ అధికారి అరుణకుమారి, సీడబ్ల్యూసీ చైర్మన్ చింత కృష్ణ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నిమ్మల భీమర్జున్‌రెడ్డి, బాలల అధికారి గణేష్ పాల్గొన్నారు.

## ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులకు స్వాగతం


త్రిపురారంలో స్వాగత కార్యక్రమం

త్రిపురారం, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని మండల ప్రత్యేకాధికారి లీలా అన్నారు. గురువారం మండల కేంద్రంలోని దుబ్బ క్వార్టర్స్‌లో 1వ తరగతిలో నమోదైన విద్యార్థులకు స్వాగతం పలికారు. ఎంఈవో రవినాయక్, ప్రధానోపాధ్యాయుడు హనుమానాయక్, ఉపాధ్యాయులు రామనర్సయ్య, వెంకట్రామ్, శివశంకర్ పాల్గొన్నారు.

**మొదటి రోజు 30 శాతం హాజరు**

చిట్యాల, జూన్ 12 : సెలవుల అనంతరం గురువారం పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. మొదటి రోజు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు 30 శాతానికి దాటలేదు. చిట్యాల జడ్పీ హెచ్‌ఎస్‌లో ప్రేయర్ చేయలేదని విద్యార్థులు తెలిపారు. ఉదయం 10.30 గంటలకు గేటుకు విద్యార్థులు స్వాగత తోరణాలు కట్టారు. దాదాపు అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, దుస్తులు పంపిణీ చేశారు. తహసీల్దార్ కృష్ణ వెల్మినేడు, ఎంఈవో సైదానాయక్ చిన్నకాపర్తి జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశారు.


బీఆర్‌ఎస్ మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసిన్న దృశ్యం.. పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

# అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నిడమనూరు, జూన్ 12: అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ జిల్లా అధికారి కృష్ణవేణి అన్నారు. మండలంలోని రాజన్న గూడెంలో అంగన్‌వాడీ కేంద్రం-2లో అమ్మ మాట-అంగన్‌వాడీ బాటపై అవగాహన కల్పించారు. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనుముల ప్రాజెక్టు ఐసీడీఎస్ సీడీపీవో ఉదయశ్రీ, ఏసీడీపీఓ సువర్ణ, సూపర్‌వైజర్ సైదాబేగం, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, అంగన్‌వాడీ టీచర్లు పాక సునీత, ఏకుల రాజేశ్వరి, ఝాన్సీలక్ష్మిరాణి ఉన్నారు.


రాజన్నగూడెంలో మాట్లాడుతున్న అధికారి కృష్ణవేణి


త్రిపురారంలో మాట్లాడుతున్న సీడీపీవో చంద్రకళ

**అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ**

త్రిపురారం, జూన్ 12: అంగన్‌వాడీల్లో చిన్నారులకు ఆటపాటలతో బోధిస్తామని సీడీపీవో చంద్రకళ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-1లో అమ్మమాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ఆమె అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మల్లీశ్వరి, టీచర్లు నేతి శైలజ, మంగమ్మ, ఏలేశ్వరి ఉన్నారు.

**పెరగనున్న చిన్నారుల సంఖ్య**

నల్లగొండ రూరల్,జూన్ 12: ఎగ్ బిర్యానీతో పాటు పౌష్టికాహారం అందిస్తుండడంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెరగనుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ అన్నారు. అమ్మబాట.. అంగన్‌వాడీ బాటలో భాగంగా అప్పాజీపేటలో నిర్వహించిన ర్యాలీని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జానకి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి


వాడపల్లిలో పుస్తకాలను అందజేస్తున్న ఎమ్మెల్యే బత్తుల

మిర్యాలగూడ, జూన్ 12: ప్రభుత్వ విద్యా వ్యవస్థను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందజేశారు.

దామరచర్ల, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని వాడపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన బడిబాటలో విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలను అందజేశారు. మండల ప్రత్యేకాధికారి జూలకంటి వెంకటరెడ్డి, ఎంఈవో బాలాజీనాయక్, ప్రధానోపాధ్యాయుడు కోలా శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు సిద్దయ్య, బంటు కిరణ్ పాల్గొన్నారు.

**ఏరువాక పౌర్ణమిలో**

మండలంలోని వీర్లపాలెం గ్రామంలో నిర్వహించిన ఏరువాక పౌర్ణమిలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి భూమిలో నాగలి దున్ని రైతులను ఉత్సాహపర్చారు.

## ప్రభుత్వ బడికి ఫ్యాన్ల బహూకరణ


పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

త్రిపురారం, జూన్ 12: మండలంలోని నీలాయగూడెం ప్రాథమిక పాఠశాలకు గురువారం అదే గ్రామానికి చెందిన కుర్ర వెంకన్న నాలుగు ఫ్యాన్లను బహూకరించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించారు.

## నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి


మొక్కలు నాటుతున్న ఎంపీడీవో యాకూబ్‌నాయక్

రామన్నపేట, జూన్12: నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఎంపీడీవో యాకూబ్ నాయక్ అన్నారు. మండల కేంద్రంతో పాటు కొమ్మాయిగూడెం గ్రామంలో గురువారం వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ఉపాధి హామీ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్స్ ప్రవీణ్, హరికృష్ణ పంచాయతీ కార్యదర్శులు సైదిరెడ్డి, లావణ్య ఉన్నారు.

## 'భూ భారతి' పేరుతో కాలయాపన



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దామరచర్ల, జూన్ 12: భూ భారతితో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ ఎర్రానాయక్ అన్నారు. మండలంలోని కల్లేపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సమస్యలపై తహసీల్దార్ జవహర్‌లాల్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనులు గత 20 ఏండ్లుగా ప్రభుత్వ భూములను సాగుచేసుకుంటున్నారన్నారు. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావొస్తున్నా ఇంతవరకు కొత్త పట్టాపుస్తకాలను ఇవ్వడం లేదన్నారు. ఈ సదస్సుల్లో కేవలం దరఖాస్తులు మాత్రమే తీసుకుంటున్నారని, సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించి రైతుల భూసమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్‌నాయక్, కిషన్‌నాయక్, రామూనాయక్, ఛీనానాయక్, పాచ్యానాయక్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

శాలిగౌరారం, జూన్ 12: మండలంలోని తుడిమిడి గ్రామానికి చెందిన లింగాచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు గ్రామస్తులు ఏకమై రూ.35వేలను సేకరించి గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో శంకర్‌గౌడ్, శేఖర్‌గౌడ్, యాదగిరి, శంకర్, వీరయ్య, రాజశేఖర్, గణేశ్, సాయి ఉన్నారు.

## నేత్రదానం.. అభినందనీయం


నేత్రదానం చేస్తున్న భిక్షమయ్య కుటుంబ సభ్యులు

శాలిగౌరారం, జూన్ 12: నేత్రదానం చేయడం అభినందనీయమని లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరినాథ్ అన్నారు. మండల పరిధిలోని తక్కెళ్లపహాడ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వజ్జ భిక్షమయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.. డాక్టర్ సాయి లావణ్య మృతుడి కుటుంబ సభ్యులను సంప్రదించి నేత్రదానం చేయాలని ఒప్పించారు. లయన్స్‌క్లబ్ సెంటర్ కోఆర్డినేటర్ చిరునోముల చంద్రశేఖర్, డాక్టర్ అగర్వాల్, ఐ బ్యాంకు టెక్నీషియన్ బచ్చలకూర జాని, అడ్వకేట్ కేవీ ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ పుల్లారావు, లయన్ ఎల్‌వీ కుమార్ ఉన్నారు.

## రుణమాఫీ నిధులు జమ చేయాలి

చిట్యాల, జూన్ 12: తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతాలు ఉండి అర్హత కలిగిన రైతులకు వెంటనే రుణమాఫీ డబ్బులు జమచేయాలని బీజేపీ నాయకులు గురువారం డిప్యూటీ తహసీల్దార్ విజయకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీజీవీటీ టీజీబీగా మారడంతో రైతులకు రుణమాఫీ డబ్బులు జమచేయడం లేదన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పదివేల మందికిపైగా రైతుకు రుణమాఫీ డబ్బులు రాక ఇబ్బంది పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని రుణమాఫీ డబ్బులు జమ చేసేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, నరేష్, మహాలింగం, శ్రీనివాస్, చంద్రారెడ్డి, పరమేశ్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★ సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638